www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:05, గురువారం, 26.10. 2023



# గులాబీ పార్టీలో గుబులు..!

- తెలంగాణలో స్పీడ్‌గా పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్
- ప్రజాక్షేత్రంలో జోరుగా వీస్తున్న 'హస్తం' హవా
- కాంగ్రెస్ గెలుపు సర్వేలతో బీఆర్ఎస్ నేతల్లో టెన్షన్
- అనుకూల సర్వేల కోసం కేటీఆర్ టీం పాట్లు
- క్రైసిస్ మేనేజ్మెంట్ కు అధినేత కేసీఆర్ ప్లాన్
- రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా కాంగ్రెస్
- 'హస్తం' గూటికి బీఆర్ఎస్, బీజేపీ నేతల క్యూ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార బీఆర్ఎస్ పార్టీలో ఆందోళన పెరుగుతోంది. వరుసగా వస్తున్న సర్వేల్లో మెజార్టీ సర్వేలు కాంగ్రెస్ పార్టీ భారీగా పుంజుకుందని, విజయకేతనం ఎగురవేసే అవకాశాలను కనిపిస్తున్నాయని చెబుతుండడంతో గులాబీ పార్టీలో గుబులు మొదలైంది. ఈసారి బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అంత ఈజీ కాదని సర్వేలన్నీ ముక్తకంఠంతో స్పష్టం చేస్తున్నాయి. అందుకు తగ్గట్టే కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజాక్షేత్రంలో దూకుడుగా ముందుకు వెళుతుంది. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ తన గ్రాఫ్ ను అనూహ్యంగా పెంచుకుంటూ ప్రచారంలో దూసుకుపోతోంది. ఇటీవల ఇండియా టీవీ, సీవోటర్ సర్వే కూడా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో విజయకేతనం ఎగర వేస్తుంది అని చెప్పడంతో ఆందోళనలో ఉన్న అధికార పార్టీ దిద్దుబాటు చర్యలకు దిగింది. సీఎం కేసీఆర్ క్రైసిస్ మేనేజ్మెంట్ కు ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది.

**కాంగ్రెస్ వేవ్**

తెలంగాణ రాష్ట్రంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని తనకు అనుకూలంగా ఉండే సంస్థల ద్వారా వెల్లడించడానికి కేటీఆర్ టీం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే కొన్ని క్రెడిబిలిటీ ఉన్న సంస్థలు బీఆర్ఎస్ గెలుస్తుంది అన్న ప్రచారాన్ని తాము చేయలేమని, అలా చేస్తే తమ సంస్థకు క్రెడిబిలిటీ దెబ్బతింటుందని తెగేసి చెప్పి తప్పుకున్నట్లు పొలిటికల్ సర్కిల్ లో చర్చలు నడుస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందన్న వేవ్ వస్తున్న నేపథ్యంలో అధికార పార్టీ అడ్డదారులు తొక్కుతున్నది. అసలు రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికే లేదని, పోటీకి అభ్యర్థులే లేరని తెలంగాణ రాష్ట్రంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని చెప్పడానికి తెలంగాణ సీఎం కేసీఆర్ తో పాటు మంత్రులు, నేతలు నానా అగచాట్లు పడుతున్నారు. ఇటీవల ఓ సర్వే సంస్థ తెలంగాణ రాష్ట్రంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని తమ సర్వే రిపోర్ట్ ను ప్రకటించింది. ఈ క్రమంలో దానిని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారని సమాచారం.

**బీజేపీ ఔట్**

కాంగ్రెస్ బీఆర్ఎస్ అని దాదాపుగా అన్ని సర్వేలు తేల్చేయడంతో రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ దారుణంగా పడిపోయింది. ప్రస్తుతం ప్రచారంలోనూ వెనకబడి పోయింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు వెళుతుంది. ప్రచారంలో హవాను కొనసాగిస్తుంది. మరోవైపు తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా కాంగ్రెస్ ఎదగడంతో బీఆర్ఎస్, బీజేపీ నుంచి అసంతృప్త నేతలు చేరేందుకు క్యూ కడుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలోకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్లీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలో చర్చ మొదలైంది. కాంగ్రెస్ గ్యారంటీలపై ప్రజల్లో చర్చ నడుస్తుంది. ఒకటి రెండు రోజుల్లో రెండో జాబితాను ప్రకటించే యోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నిర్వహించిన బస్సు యాత్ర సూపర్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. బీఆర్ఎస్ పార్టీ నేతల తీరుతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.



తెలంగాణ రాజకీయ పరిస్థితులు చూస్తే నా ఆలోచనలు మారాయి. కేసీఆర్ ని గద్దె దింపే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందని ప్రజలు భావిస్తున్నారు. తెలంగాణలో ఒక్క కుటుంబం తప్పా అందరికీ ఇబ్బందులు తప్పడం లేదు. కేసీఆర్ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉంది. అందుకే పార్టీ మారుతున్నానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. బీజేపీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన మీడియతో మాట్లాడారు. తెలంగాణ సమాజానికి మేలు చేసేందుకే తన నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే నీతివంతమైన పాలన అందుతుందని.. సామాజిక తెలంగాణ సాకారం కావాలన్నా, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన చెప్పారు.

# హస్తం గూటికి రాజగోపాల్ రెడ్డి

- బీజేపీ.. బీఆర్ఎస్ పై పోరాడటం లేదని విమర్శ
- కేసీఆర్ పై పోటీకి సిద్ధమంటూ ప్రకటన
- మునుగోడు నుంచి పోటీ చేసే చాన్స్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

కేసీఆర్ దుర్మార్గ పాలన పోవాలని ప్రజలు భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. పార్టీ మారొద్దని అనుకున్నాను. మోదీ, అమిత్ షా నాకు సహకరించారు. తుదిశ్వాస వరకు బీజేపీలో ఉండాలని నిర్ణయించుకున్నా. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నా కేసీఆర్ పై చర్యలు తీసుకోకపోవడం బాధగా అనిపించింది. కాంగ్రెస్ లోకి వస్తే బాగుంటుందని మునుగోడు కార్యకర్తలు కోరుతున్నారని అందుకే తాను కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి తెలంగాణ ఏర్పాటు కోసం పోరాడానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం ఢిల్లీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడారు. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ తన పార్టీలో చేర్చుకున్నారని.. అహంకారంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ కొనుగోలు చేశారని అప్పటి నుంచే కేసీఆర్‌పై తన పోరాటం ప్రారంభమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర

..మిగతా 2 లో



..మిగతా 2 లో

# మేడిగడ్డలో కొనసాగుతున్న కేంద్ర బృందం పర్యటన

- నీటిపారుదలశాఖ అధికారులతో ఇంజినీర్ల భేట



# తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- నల్గొండ ప్రజలే నా పిల్లలు.. వారికోసమే నా జీవితం అంకితం
- 50 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలవబోతున్నా..
- టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



# రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత

హైదరాబాద్,విశాల భారతి: రాష్ట్రంలో వాతావరణ మార్పులు కనిపిస్తున్నాయి రాష్ట్రంలో చలి వాతావరణం కనిపిస్తోంది. మొన్నటి వరకు పగటిపూట ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడగా.. ప్రస్తుతం వాతావరణంలో మార్పు కనిపిస్తోంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నట్టు కనిపిస్తొంది. రుతు పవనాలు తిరుగుముఖం పట్టడంతో రాష్ట్రం వైపుగా చల్లని గాలులు వీస్తున్నాయి. చాలా జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దిగువకు చేరుకున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉదయాన్నే పొగమంచు కమ్మేస్తోంది.



# కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు

- హస్తం పార్టీ బేకార్ పార్టీ
- మంత్రి కేటీఆర్ విమర్శలు

**విశాలభారతి, హైదరాబాద్:** కాంగ్రెస్ బేకార్ పార్టీ అని, వాళ్లు ఫెయిల్ కావడంతో పాటు తెలంగాణను, దేశాన్ని వెనక్కి తీసుకెళ్లారని తెలంగాణ మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇదివరకే 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. అయితే తెలంగాణలో ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశాం, కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎందుకు లేదో కాంగ్రెస్ అగ్రనేతలు చెప్పాలంటూ నిలదీశారు.

మంత్రి కేటీఆర్ బుధవారం జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. దేశ ప్రజలు ఎన్నోసార్లు కాంగ్రెస్ కు ఛాన్స్ ఇచ్చారని, మరో అవకాశం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలోనూ ఇదే సీన్ రిపీట్ అయింది. రాహుల్ గాంధీ ముందుగా మల్లికార్జున ఖర్గేను పార్టీ అధ్యక్షుడిగా గుర్తించాలన్నారు. 2014, 2018 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో తెలంగాణను చూసి నేర్చుకోవాలి. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారింది. దేశంలో తలసరి ఆదాయం అధికంగా ఉన్న రాష్ట్రం తెలంగాణ.. బీఆర్ఎస్

..మిగతా 2 లో

# కేసీఆర్.. రిజైన్ చేయాలి

- కాళేశ్వరం భద్రతపై అనేక అనుమానాలు
- కల్వకుంట్ల ఫ్యామిలీకి ఏటీఎంలా కాళేశ్వరం ప్రాజెక్టు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్:**

"అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రాజెక్ట్ భద్రత.. మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ నాణ్యతపై అనుమానం బయట పడుతోంది. కేసీఆర్ ఒక సూపర్ ఇంజినీర్‌గా అవతారం ఎత్తి డ్రీమ్ ప్రాజెక్ట్ అంటూ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ గుదిబండగా మారింది. లక్ష్మి బ్యారేజ్ మొత్తం కాళేశ్వరం ప్రాజెక్ట్ కు లైఫ్ లైన్. ఇది దెబ్బతింటే మొత్తం వ్యవస్థపై దాని ప్రభావం ఉంటుంది. తెలంగాణ ప్రజల సంపద దోచుకోవడం కోసం కట్టిన ప్రాజెక్ట్. ఇది కేసీఆర్ కుటుంబానికి ఏటీఎమ్ లా మారింది తప్ప, 'ఎనీ టైం వాటర్' గా మాత్రం మారలేదు. వేల కోట్ల రూపాయల మేర అప్పు చేసి నిర్మించడమే ఒక దుర్మార్గం. పిల్లర్లు కుంగిపోవడం చాలా పెద్ద సమస్య. కుంగిపోయిన తర్వాత 85 గేట్స్ ఎత్తి 10 టీఎంసీల నీటిని కిందకు వదిలేయాల్సి వచ్చింది. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్ట్ అనుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయింది. ఏడాదికి 400 టీఎంసీల నీటిని ఎత్తి పోస్తాం అన్నారు. ఇప్పటి వరకు మొత్తం కలిపి 154 టీఎంసీల నీటిని మాత్రమే నాలుగేళ్లలో ఎత్తి పోశారు. ఇందులో కేవలం 104 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించారు. పైగా ఆ నీటిని

..మిగతా 2 లో



# కొట్టుకున్న కేపీ వివేకానంద్, కూన శ్రీశైలం గౌడ్

- 'గెలిపెవరిది' చర్చలో గళ్లాలు పట్టుకుని దాడులు
- కూన శ్రీశైలంపై రెచ్చిపోయి దాడి చేసిన ఎమ్మెల్యే 'కేపీ'
- బీజేపీ అభ్యర్థి గొంతు పట్టుకుని దాడి చేసి పిడి గుద్దులు
- కబ్జాల ఆరోపణలతో సహనం కోల్పోయి ప్రవర్తన
- వివేకానంద్‌తీరుపై సర్వత్రా విమర్శలు
- కుర్చీలు విసురుకున్న అనుచరులు.. చెదరగొట్టిన పోలీసులు
- శ్రీశైలంపై దాడిని ఖండించిన బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, 'ఈటల'



**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణ ఎన్నికల ప్రచారాలు కురుక్షేత్రాన్ని తలపిస్తున్నాయి. ఓ చర్చా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద వీధి రౌడీలా చెలరేగి పోయాడు. సహనం కోల్పోయి ఒక్కసారిగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై దాడి చేసి గొంతు నొక్కి గాయపరిచారు. వివరాల్లోకి వెళితే.. కుత్బుల్లాపూర్ లో ఓ వార్తా ఛానల్ నిర్వహించిన సభలో అభ్యర్థుల మధ్య మాటల యుద్ధం ఘర్షణకు దారితీసింది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు చర్చలో పాల్గొన్నారు. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూ కబ్జాల విషయంలో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లకు మధ్య మాట మాట పెరిగింది.ఈ క్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ భూకబ్జా ఆరోపణలు చేసుకున్నారు.

**గొంతు నులిమి.. గాయపరిచి..**

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వ భూముల కబ్జాల పర్వం ఎక్కువైందని బీజేపీ అభ్యర్థి ఆరోపించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో వందల ఎకరాలు కుత్బుల్లాపూర్ లో కబ్జాలు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily


# హస్తం గూటికి రాజగోపాల్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సాధనలో ఎంపీగా తన పాత్ర పోషించానన్నారు. కేసీఆర్‌కు బుద్ధి చెప్పే పార్టీ బీజేపీ మాత్రమే అని ఆనాడు భావించానన్నారు.

దుబ్బాక, హుజురాబాద్ ఫలితాలు చూసి బీజేపీపై అప్పుడు నమ్మకం కలిగిందన్నారు. మునుగోడు ఎన్నికల తర్వాత బీజేపీ నిర్ణయాలతో పార్టీ బలహీనమైందన్నారు. కర్నాటక ఫలితాల తర్వత కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. తెలంగాణ సమాజం కోసమే తన నిర్ణయం ఉంటుందన్నారు. తాను బీజేపీలోకి వెళితే కాంట్రాక్టు కోసమే వెళ్లానని ప్రచారం చేశానన్నారు. కాంట్రాక్ట్ కోసమే బీజేపీలోకి వెళితే మళ్లీ ఎందుకు పార్టీ మారతానన్నారు. లిక్కర్ స్కాంలో కవితను అరెస్ట్ చేస్తారని అంతా అనుకున్నారన్నారు. కానీ కేసీఆర్ అవినీతిపై కేంద్రంలోని బీజేపీ సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే భావన ప్రజల్లో వచ్చిందన్నారు. 100 మంది బీఆర్ఎస్ నేతలు ఎంతో కష్టపడితే మునుగోడు ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. తెలంగాణ సమాజం ఇప్పుడు కాంగ్రెస్‌తోనే ఉందన్నారు. తెలంగాణ ఇచ్చినా కాంగ్రెస్ రెండు సార్లు ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ ఆదేశిస్తే గజ్వేల్ నుంచి పోటీలో ఉంటానన్నారు. డబ్బు, అధికారంతో మునుగోడులో గెలిచారన్నారు. గజ్వేల్‌లో అవకాశం ఇస్తే కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానన్నారు. తన భార్య రాజకీయాల్లోకి వస్తారని జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఆమెకి రాజకీయాల్లోకి రావాలని లేదు. ఆమె ఎప్పటికీ పోటీ చేయదు. మునుగోడు నుంచి తానే పోటీ చేస్తానన్నారు. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేస్తా అని చెప్పలేదు. ప్రాణం ఉన్నంత వరకు మునుగోడు ప్రజలతోనే ఉంటా. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. పార్టీ మారినప్పుడు కొందరు నాపై దుష్ప్రచారం చేశారు. నేను కాంట్రాక్టు కోసం అమ్ముడుపోయా అని అన్నారు. కేసీఆర్ కాంట్రాక్టు ఇస్తా అంటేనే తాను తీసుకోలేదన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు

మొదటి పేజీ తరువాయి



పాలనకు ఇది నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ లాంటి బేకార్ పార్టీ చెప్పే మాటల్ని నమ్మే స్థితిలో ఎవరూ లేరని తెలుసుకుంటే వారికే మేలు జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కేటీఆర్ అన్నారు. పెద్దపల్లికి చెందిన కాంగ్రెస్ నేతలు బుధవారం బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నేతలు సత్యనారాయణరెడ్డి, రామ్మూర్తి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ను నమ్మితే కర్ణాటక తరహాలోనే తెలంగాణ ప్రజలు మోసపోతారంటూ హెచ్చరించారు. రైతులకు కేవలం 3 గంటలు కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ కావాలో, 24 గంటలు అన్నదాతలకు విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఓట్ల సమయంలో ప్రజలు ఆగమాగం కావొద్దని, ఆలోచించి వారికి మేలు చేసిన పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

**ప్రేమలో బీఆర్ఎస్, బీజేపీ! కాంగ్రెస్ వినూత్న ప్రచారం**

తాజాగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారాన్ని మరింత వినూత్నంగా ముందుకు తీసుకువెళ్తోంది. 'ప్రేమలో బీఆర్ఎస్ బీజేపీ' అంటూ వెడ్డింగ్ కార్డులను ముద్రించి పంచుతూ ఉంది. కార్డు లోపల లగ్గం వేడుక అని.. రాజకీయ బాగోతమేసే వారి ఇంట ఉంటుందని ప్రచురించారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో లగ్గం ఉంటుందని ఎద్దేవా చేస్తూ ప్రచురించారు. 'బీజేపీ, బీఆర్ఎస్ లగ్గం పిలుపు.. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోషతో.. ముహూర్తం 2023 సార్వత్రిక ఎన్నికల్లో.. బీఆర్ఎస్, బీజేపీల పెండ్లి, నక్షత్రం: కవితపై కరుణ నక్షత్రంలో, పిలిశెటోళ్లు.. మోదీ, కేసీఆర్, తెలంగాణ మంత్రులు' అని వెడ్డింగ్ కార్డులో ముద్రించారు. అంతేకాకుండా, ఈ వెడ్డింగ్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ట్విటర్ అధికారిక ఎక్స్‌లో కూడా పోస్ట్ చేశారు. ముందు నుంచి బీఆర్ఎస్ బీజేపీ రెండు పార్టీలు ఒకటే అని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.

# కేసీఆర్.. రిజైన్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చి చెరువులు, రిజర్వాయర్లు నింపి టూరిజం కోసం ఉపయోగించారు తప్ప రైతులకు ఉపయోగపడలేదు. 18.27 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగు లక్ష్యం. కానీ ఈ ప్రాజెక్ట్ ద్వారా కేవలం 56 వేల ఎకరాలు మాత్రమే సాగయ్యింది. ప్రాజెక్ట్ డొల్లతనం బయటపడింది. ప్రజలను మోసగించడం కోసమే దీన్ని కట్టారు." అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# కొట్టుకున్న కేపీ వివేకానంద్, కూన శ్రీశైలం గౌడ్

మొదటి పేజీ తరువాయి

ఎక్కువయ్యాయని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ విమర్శలు గుప్పించారు. దీంతో ఒక్కసారిగా సహనం కోల్పోయిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై రౌడీలా దాడి చేశాడు. దాడి అనంతరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంతు నులిమి గాయపరిచారు.

**వారిస్తున్నా.. వినకుండా**

ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న టీవీ యాంకర్స్, పోలీసులు వారిస్తున్న వినకుండా ఎమ్మెల్యే కేపీ.. బీజేపీ అభ్యర్థిపై దాడికి దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్, బీజేపీ వర్గాలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు కలగచేసుకుని ఇరువురు అభ్యర్థుల అనుచరులను చెదరగొట్టారు. చర్చా కార్యక్రమం కాస్తా సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీరుతో రసాభాసగా మారింది. దీనిపై స్థానికులు మండిపడుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు అహం పెరిగిందని, భూకబ్జా ఆరోపణల్లో నిజమని పలువురు సోషల్ మీడియాలో దుమ్మెత్తిపోస్తున్నారు.

**మాటల యుద్ధం**

బీఆర్ఎస్ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ... 2009 నుంచి కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్యేగా అయిదేళ్ళపాటు చేశారని, కానీ ఆ తర్వాత ప్రజలు ఆయనకు డిపాజిట్ కూడా ఇవ్వలేదన్నారు. ఆయన పని చేస్తే ఎందుకు గెలిపించలేదని ప్రశ్నించారు. దీనిపై కూన శ్రీశైలం గౌడ్ స్పందిస్తూ... తాను స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన వ్యక్తిని అని, కనీసం ఓ పార్టీ గుర్తు లేకుండా ఇండిపెండెంట్‌గా గెలిచానని, కానీ వివేకానంద టీడీపీ నుంచి గెలిచి రూ.10 కోట్లకు అధికార పార్టీకి అమ్ముడుపోయారని ఆరోపించారు. ఈ క్రమంలో ఒకరిపై మరొకరు భూకబ్జాదారు అని ఆరోపణలు గుప్పించుకున్నారు.

## బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి ఇది పరాకాష్ట

**– ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

తమ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై దాడిని బీజేపీ తీవ్రంగా ఖండించింది. బీఆర్ఎస్ నేతలకు ఓటమి భయం పట్టుకుందని దుయ్యబట్టారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రత్యక్షదాడులకు దిగుతున్నారని ఆరోపిస్తూ కేపీ వివేకానంద, శ్రీశైలం గౌడ్ పై దాడి చేసిన వీడియోను ట్వీట్ చేసింది. మరోవైపు కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గొంతు నొక్కుతూ భౌతికదాడి చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి ఇది పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ గూండాయిజానికి ఇది హాల్ మార్క్

**– బీజేపీ స్టేట్ చీఫ్, ఎంపీ జి. కిషన్ రెడ్డి**

'గెలుపెవరిది' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌పై దాడికి పాల్పడ్డ వీడియోను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ గూండాయిజానికి ఇది హాల్ మార్క్ అంటూ పేర్కొన్నారు. పోటీలో ఉన్న ప్రతి పక్ష అభ్యర్థిపై బహిరంగంగా దాడి చేయడం, గొడవ చేయడం దిగ్భ్రాంతికరమని, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలపై కూడా అదే విధంగా దాడి చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- నల్గొండ ప్రజలే నా పిల్లలు.. వారికోసమే నా జీవితం అంకితం
- 50 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలువబోతున్నా..
- టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణ గడ్డపై కాంగ్రెస్‌జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం కాదు.. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి. కాంగ్రెస్‌లో చాలా మంది చేరబోతున్నారు' అని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని కోమటి రెడ్డి నివాసంలో నల్గొండ నియోజకవర్గం తిప్పర్తి కి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కోమటిరెడ్డి 'హస్తం'కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నల్గొండ ప్రజల వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని వెంకట్ రెడ్డి తెలిపారు. ఇకపై 'మీరే నా పిల్లలు.. మీ కోసమే నా భవిష్యత్' అని నల్గొండ కాంగ్రెస్‌శ్రేణులకు భరోసా నిచ్చారు. నాకు మద్దతిస్తే వచ్చే అయిదేండ్లు మీ సేవలో ఉంటా అని మాటిచ్చారు. నల్గొండను ప్రశాంతంగా అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. రెండు సార్లు కేసీఆర్‌కు అవకాశమిచ్చారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీకి ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కేసీఆర్‌పాలనాతీరును చూసి వేనెపల్లి చందర్ రావు లాంటి వాళ్లు కూడా కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన రెండు నెలలకే వేనేపల్లి ని అనరాని మాటలు అన్నారని కోమటిరెడ్డి గుర్తు చేశారు.

**ప్రతీ గ్రామం తిరుగుతా..**

గురువారం నుంచి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం తిరుగుతానని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. 'ముప్పై రోజులు మీరు కష్టపడండి..ఐదేళ్లు మీకోసం నేను కష్టపడతా' అంటూ స్పష్టం చేశారు. బుధవారం రాత్రి వరకు అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి అవుతుందని, గురువారం సెకండ్ లిస్ట్ రిలీజ్‌చేస్తామన్నారు. 10- 15 నియోజకవర్గాల్లో తీవ్ర పోటీ ఉంటుందని వెంకట్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం కట్టే సమయంలోనే నాణ్యతా ప్రమాణాలు పాటిస్తలేరని చెప్పామని అయినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల నాణ్యతా ప్రమాణాల మీద కూడా అనుమానం ఉందని కోమటిరెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్‌చేశారు. గతంలో మోటార్లు కాలిపోతే కాంట్రాక్టర్లు రిపేర్లు చేయించాల్సింది పోయి సర్కారే రూ. 150 కోట్లు వెచ్చించి ప్రజాధనం వృథా చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అన్నింటిపై విచారణ జరిపిస్తామని వెంకట్‌రెడ్డి చెప్పారు.

**అభ్యర్థుల విషయంలో మాట్లాడొద్దు**

అభ్యర్థుల వ్యవహారం మాట్లాడొద్దు అని నిర్ణయం తీసుకున్నామని వెంకట్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ 70 నుంచి 80 సీట్లు గెలువబోతోందన్నారు. సీపీఐ, సీపీఎం పొత్తుల చర్చలు నడుస్తున్నాయని చెప్పారు. మిర్యాలగూడ తమకు బలమైన సీటు అని, పొత్తులపై త్వరలో క్లారిటీ వస్తుందన్నారు. తాను 50 వేల ఓట్ల మెజారిటీతో గెలువబోతున్నానన్నారు. పార్టీ హైకమాండ్ కొన్ని నియోజక వర్గాల్లో ప్రచారం చేసే బాధ్యత నాకు ఇచ్చిందని తెలిపారు. 'కారు కావాలా.. బేకార్‌గాళ్లు కావాలా అంటున్నావ్ కేటీఆర్.. అమెరికాలో చదువుకున్న తెలివి ఇదేనా..? తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ ని తిడితే పాపం తగులుతుంది.' అంటూ హితవు పలికారు. పార్టీలో చేరినవారిలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, చిలుక శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల నాగరాజు, నులపరాజు శ్రీనివాస్, మెరుగు వెంకన్న, ఎండీ బాబర్, వంశీ, సర్పంచులు రొట్టెల రమేష్, ప్రవీణ్ కుమార్, వెంకట్రామ్‌రెడ్డి, మర్రి యాదయ్య, హసన్ బీ, సుశీల, శ్రీదేవి, సతీష్, తునేం రవి, ఎంపీటీసీ సిరివెన్నెల, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భారీ సంఖ్యలో పార్టీలో చేరారు.

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- కర్ణాటక రైతులు రోజూ దండం పెట్టి చెప్తున్నరు..
- రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి
- జానారెడ్డి, జగ్గారెడ్డి సహా అందరూ సీఎం అభ్యర్థులే..
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కొట్లాటలు, కుట్రలు
- రియల్ ఎ స్టేట్‌కూడా డమాల్‌అని పడిపోతుంది..
- బీఆర్ఎస్‌నేత , మంత్రి హరీశ్‌రావు ఫైర్..



విశాల భారతి, హైదరాబాద్:

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్‌నేత, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డి జిల్లా ఎద్దుమైలారంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నేత బీర్ల శివకుమార్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ చింతా ప్రభాకర్ గెలుపు ఖాయం అని అర్థమవుతోందన్నారు. "కాంగ్రెస్ పార్టీ ఏమని చెప్పి ప్రజల్లోకి వస్తుంది. పక్కనే కర్ణాటక ఉంది. అక్కడి నుంచి కొన్ని వందల మంది రైతులు వచ్చి కాంగ్రెస్ ను నమ్మొద్దు, మోసపోవద్దు అని దండం పెట్టి పోతున్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే 3 గంటలే అని బాధ పడుతున్నారు. 2014 నుంచి 14 వరకు ఎరువు బస్తాలు కావాలంటే, కరెంట్ కావాలంటే, నీళ్లు కావాలంటే అనేక కష్టాలు రైతు బంధు సృష్టికర్త కేసీఆర్ కాదా.. కేసీఆర్ కంటే ముందు ఎవరైనా రైతులకు డబ్బు ఇచ్చారా..? ఎన్నికల్లో గెలిచాక 10 వేలు చేశారు. 11 సార్లు రైతుబంధు ఇచ్చిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలు అంటున్నాడు. మూడు గంటలు ఇచ్చే వాళ్లు కావాలా.. 24 గంటల కరెంట్ ఇచ్చే వాళ్లు కావాలా? మోటార్లకు మీటర్లు పెట్టలేదని కేంద్రం 35 వేల కోట్లు ఇవ్వలేదు. నా గొంతులో ప్రాణం ఉండగా, మీటర్లు పెట్టా అని కేసీఆర్ అన్నడు. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్. ఎలక్షన్ కమిషన్ వెళ్లి రైతు బంధు పై కంప్లైంట్ చేశారు. ఎప్పటిలాగే ఇస్తున్న దానిపై ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. రైతు కడుపు కొట్టాలని చూస్తున్నారు." అంటూ హరీశ్ రావు కాంగ్రెస్‌పార్టీ విధానాలపై ఫైర్‌అయ్యారు. రైతు బంధు ఆపాలని అంటున్న కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ. రైతులు ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలి. పించన్లు ఇస్తుండటంతో వృద్ధులకు ఆసరా లభించింది. త్వరలో 5వేల పింఛన్ ఇవ్వనున్నారు. మహిళల కోసం నెలకు 3వేలు ఇవ్వబోతున్నాం. 400 గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నాం. ఏడాదికి రూ. 16 వేల రైతు బంధు ఇవ్వబోతున్నాం. రేషన్ కార్డులు ఉంటే సన్నబియ్యం ఇవ్వాలని మేనిఫెస్టో ద్వారా చెప్పాం. రైతు చనిపోతే రైతు బీమా ద్వారా 5 లక్షలు ఇస్తున్నారు. అలాగే కోటి కుటుంబాలకు బీమా ఇవ్వబోతున్నం. కేసీఆర్ అంటే ఒక నమ్మకం. అయితే జైత్ర యాత్ర లేదంటే, నా శవ యాత్ర అని వెళ్లి తెలంగాణ సాధించారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే నేడు పోదాం పద బిడ్డ సర్కారు దవాఖాన అనే మార్పు వచ్చింది. అని హరీశ్‌రావు నాటి పరిస్థితులను వివరించారు. రైతు బంధు, మిషన్ కాకతీయ, భగీరథ, జిల్లాకో మెడికల్ కాలేజీ.. ఇలా అన్ని కాపీ కొట్టారు. సంగారెడ్డి మెడికల్ కాలేజీ కల సాకారం అయ్యింది. రోడ్లు బాగా చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై బాలీవుడు హీరో, బీజేపీ ఎంపీ సన్నీ డియోల్ ప్రశంసలు కురించారు. సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా మెచ్చుకున్నారు. పక్కన ఉన్న రజినీలకు ఇక్కడి అభివ్రుది కనిపిస్తున్నది కానీ, ఇక్కడ ఉన్న గజినీలకు అభివృద్ధి కనిపించడం లేదని హరీశ్ రావు విరుచుకు పడ్డారు. మీకు నిత్యం అందుబాటులో ఉండే చింతా ప్రభాకర్ ను మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా. జగ్గా రెడ్డి, జానా రెడ్డి, ఇలా ఎంతో మంది సీఎం అని కలలు కంటున్నారు. కుర్చీల కొట్లాట ఎక్కువ, ప్రజల ప్రయోజనం తక్కువ. కాంగ్రెస్ వస్తే కొట్లాటలు, కుట్రలు, కర్ఫ్యూ లు. అది వస్తే రియల్ ఎస్టేట్ ధమాల్ అనిపడిపోతాయి. భూముల రేట్లు తగ్గుతాయి. పని తనం తప్ప, పగ తనం తెలియని సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలోని బీ ఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరుతున్నాను. అని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు.





# 'పాలకుర్తి'లో హస్తం జోరు, కారు బేజారు!

- నియోజకవర్గంలో శరవేగంగా విస్తరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ
- కొడకండ్ల మండలంలో 1,000 ఫ్యామిలీలు కాంగ్రెస్‌లో చేరిక
- 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి
- ఎర్రబెల్లిని ఓడించి తీరుతామంటున్న పల్లె ప్రజలు, గిరిజనం

**పాలకుర్తి, విశాల భారతి :**

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జోరు చూస్తుంటే.. ఈ సారి 'ఎర్రబెల్లి' ఎన్ని ఎత్తులేసినా.. ఓటమి తప్పదన్న వాదన వినిపిస్తోంది. నియోజకవర్గంలో రోజు రోజుకు హస్తం హవాకు కారు బేజారెత్తిపోతోంది. పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం చెరువు ముందు తండా, రేగుల తండా , రేగుల , నర్సింగపురం , మొండ్రాయి, రామవరం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు దాదాపు 1,000 మంది బీఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో, మండల అధ్యక్షుడు ధరావత్ సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంటెస్టెడ్ సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ముఖ్య నాయకులు అనేక మంది ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ ఆ ప్రాంతంలో పూర్తిగా ఖాళీ అయింది. దయాకర్ రావు ఒంటెత్తు పోకడలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వీరంతా బీఆర్ఎస్ ను వీడినట్టు తెలిపారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిన దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహ లక్ష్మి పథకం అమలు చేయకపోవడం, కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడం, కనీస మౌళిక సదుపాయాలు అయినా విద్య, వైద్యం, తాగు నీరు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఈ సందర్భంగా వారు వాపోయారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు ప్రజల్లో భరోసా కలిగించాయని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తండాల్లో, గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో ఈసారి చిత్తు చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూనేమంతుల సోమనరసయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ అబ్దుల్లా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ , మండల ఎస్సీ సెల్ నాయకులు ధర్మారపు బిక్షపతి, మండల బిసి సెల్ నాయకులు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగల్ రావు, రేగుల గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మర బోయిన శివకుమార్, రేగుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, నర్సింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పల రంగయ్య, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క సారయ్య, మొండ్రై గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ మల్లేష్, చెరువు ముందు తండ గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ రవి నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు అందే శ్రీ వర్ణ, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు హరిగోపాల్ గౌడ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ కలీం, మండల ఉపాధ్యక్షుడు మహేందర్, రావుల సురేందర్ రెడ్డి , కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, వీరారెడ్డి, కిషన్ రెడ్డి, మసరం రవీందర్ , ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు హరగోపాల్ గౌడ్ సునీల్ రెడ్డి, వెలికట్ట వెంకన్న, బొమ్మరిన శివకుమార్, భూక్య మహేష్, సోమరపు ఐలయ్య, మసరం మనోహర్, ఆకారం సోమేశ్వర్ ,ఐతే రాజు,వీర్య నాయక్ ,సక్రు నాయక్ రఘు ,మార్గం రవీందర్ ,శివ రాములు, ఈదయ్య , భిక్షపతి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డలో కొనసాగుతున్న కేంద్ర బృందం పర్యటన

**- నీటిపారుదలశాఖ అధికారులతో ఇంజనీర్ల భేటీ**

విశాలభారతి, తెలంగాణ బ్యూరో: మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంపై కేంద్ర బృందం పర్యటన కొనసాగుతోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీర్లతో భేటీ అయింది. తెలంగాణ ఈఎన్‌సీలు మురళీధర్, నాగేంద్రరావు, వెంకటేశ్వర్లు, ఓఎస్‌డీ శ్రీధర్ దేశపాండే, ఎల్ అండ్ టీ ప్రతినిధులు భేటీలో పాల్గొన్నారు. మేడిగడ్డ ఆనకట్ట కుంగిన వ్యవహారంపై ఇంజినీర్లతో కేంద్ర బృందం చర్చించింది. ఆనకట్టకు సంబంధించిన సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించింది.

భేటీ అనంతరం తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ మాట్లాడుతూ.. "మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో లోపాలు లేవు. ఏడో బ్లాక్‌లో సమస్య వల్ల సెంటర్ పియర్ కుంగింది. ఎక్కడో చిన్న పొరపాటు జరిగింది. ఇసుక కారణంగా సమస్య వచ్చిందని భావిస్తున్నాం. బ్యారేజీకి సంబంధించి క్వాలిటీ ఆఫ్ శాండ్, క్వాలిటీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అనుమతులు ఉన్నాయి. కాఫర్ డ్యామ్‌కు వరద తగ్గాక నవంబర్ చివరలో ఘటనపై సమగ్ర పరిశీలన చేస్తాం'' అని ఈఎన్‌సీ పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
3
గురువారం, 26.10. 2023
హైదరాబాద్



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- సంతోషం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

**పినపాక, విశాల భారతి :** పినపాక మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 200405 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం కరకగూడెం మండలం రాళ్లవాగు వద్ద పూర్వ విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారికి విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయులు ఎర్ర ప్రగడ రామ్మూర్తి, భూపతి హనుమంత రావులను సాధరంగా ఆహ్వానించి శాలువా,పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మందస్మిత స్మృతలను ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సమ్మేళనానికి వచ్చిన విద్యార్థులందరిని ఆశీర్వదించారు. తరువాత పూర్వ విద్యార్థులు వారి వారి విద్యాభ్యాసం నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా ఆడపాటలతో సంతోషంగా సమ్మేళనాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో 199495లో స్కూల్ గుండు నరసింహమూర్తి స్నేహితుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన సత్యం, శ్రీను, కిషోర్, కొరసవెంకటేశ్వర్లు,నిర్మల, రిజువాన, సరస్వతి, స్వప్న, రమాదేవి,నాగార్జున, మధు, సంతోష్, పుష్ప, శారదా,రమణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



**తొర్రూరువిశాల భారతి:** ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు మండలంలోని పెద్ద మంగ్యా తండాకు చెందిన 70 మంది వివిధ పార్టీల కార్యకర్తలు సర్పంచ్ జాటోతు శారదా రమేష్ ఆధ్వర్యంలో పాలకుర్తి లో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్ఠతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని.. ఇక్కడ ( పాలకుర్తిలో) దయన్న ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కుర్ర శ్రీనివాస్, ఉప సర్పంచ్ తుకారాం, గ్రామ అధ్యక్షుడు లచ్చిరాం, పీఏసీఎస్ డైరెక్టర్ టీకూ నాయక్, నాయకులు రాకేష్, దేవేందర్, యాకూబ్, రమేష్, శ్రావణ్, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ‘ డబుల్’ ఇండ్లు


- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట, విశాలభారతి:** బహుజన సమాజ్ వాది పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని సూర్యాపేట బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్అన్నారు. బుధవారం చివ్వేంల మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన శ్రీశైలం జానమ్మ అనే మహిళ ఇల్లు లేకుండా పూరి గుడిసెలో నివాసం ఉంటున్న విషయం తెలుసుకున్న బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆమెను కలిశారు. అనంతరం జానయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తానని చెప్పి పేద ప్రజలను మోసం చేసిందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన బోగస్ హామీలు గుర్తించి బహుజనులు గుర్తించి చైతన్యం కావలన్నారు. బి ఎస్ పి తోనే బహుజనుల అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బోడబోట్ల సునీత శ్రీను, కుంభం సతీష్, మల్లెబోయిన వెంకన్న, తిరుపతి పండు, తిరుపతి జయంత్, నాశబోయిన నవీన్, తిరుపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహతురాలి కుటుంబానికి మిత్రుల చేయూత

**దేవరుప్పుల , విశాల భారతి:** దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 20062007 తోటి పదవ తరగతి మిత్రురాలు యాదాద్రి భువనగిరి జిల్లా,గుండాల మండలం,బండకొత్త పల్లి గ్రామానికి చెందిన బొల్లోజు శోభారాణి కొడకండ్ల మండలం, ఏడు నూతుల గ్రామానికి చెందిన వెంకటచారితో వివాహం కాగా ఐదు నెలల క్రితం శోభారాణి మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి శోభారాణి కూతురుకు 50 వేల రూపాయలను అందజేసి వారి మానవత్వాన్ని చాటుకున్న పదవ తరగతి మిత్రులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మిత్రురాలు పేద కుటుంబ అయి ఉండి చిన్న తనంలో మరణించినందుకు మాకు ఎంత బాధాకరంగా ఉంది. ఈ రకంగా తోచినంతలో సహకారం చేసి వారి గుండెలో మనోధైర్యాన్ని నింపాలి. మా మిత్రుల రాలు పైన ఉన్న అభిమానాన్ని కూతురుకు సహకారం కలిగించిందన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు కోనేటి యాకస్వామి,బురుగు ప్రవీణ్,గంగాపురం హరీష్,తదితరులు పాల్గొన్నారు.



# సునీత లక్ష్మారెడ్డికి నర్సాపూర్ బి,ఫామ్

- బి.ఫామ్ అందించిన సిఎం కేసీఆర్
- ప్రస్థుత నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఎంపి టికెట్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**
నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డిని కెసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ప్రస్థుత నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి ఆమెకు బీఫామ్ అందచేశారు. అదే సందర్భంగా ప్రస్థుతం నర్సాపూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మదన్ రెడ్డి కి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. పార్టీలో అంతర్గత సర్దుబాటు చేస్తూ, అధినేత సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో భేటీ అయిన బిఆర్ఎస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

ఈ మేరకు ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు తీసుకున్న నిర్ణయం పట్ల సిఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ మాట్లాడుతూ...‘‘ మదన్ రెడ్డి నాతో పార్టీలో మొదటినుంచి కొనసాగుతున్న సీనియర్ నాయకుడు. 35 ఏండ్లనుంచి నాతో సన్నిహితంగా కొనసాగుతున్న నేతగా నాకు అత్యంత ఆప్తుడు. నాకు కుడి భుజం లాంటి వాడు. సోదర సమానుడు. పార్టీ ఆలోచనలను గౌరవించి నర్సాపూర్ ఎన్నికలను తన భుజ స్కందాలమీద వేసుకుని సునీత లక్ష్మారెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత తీసుకున్నందుకు సంతోషంగా వుందని అన్నారు. ప్రస్థుతం కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా కొనసాగుతున్న పార్లమెంటరీ స్థానం నుండి మదన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ కీలక సభ్యులకు, కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. మెదక్ జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా కేవలం నర్సాపూర్ లోనే కాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వారు పాపులర్ లీడర్. వివాద రహితుడు సౌమ్యుడు మదన్ రెడ్డిసేవలను పార్టీ మరింత గొప్పగా వినియోగించుకోవాల్సివుంది. నాతో పాటు కలిసి సునీతకు నర్సాపూర్ నియోజకవర్గ బీఫామ్ ఇవ్వడం నాకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు. చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకుంటూ కీలక సమయంలో ఐక్యంగా ముందుకు పోవడం ద్వారా మదన్ రెడ్డి పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేశారు.వారికి కెసీఆర్ ధన్యవాదాలు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే అభ్యర్థులు లోకల్ మేనిఫెస్టోను రిలీజ్ చేయాలి

- సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ



**మునగాల, విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో నిలబడుతున్న నాయకులు వారి వారి రాజకీయ పార్టీలు ప్రకటించిన కామన్ ఎన్నికల మేనిఫెస్టోతో పాటు కోదాడ నియోజకవర్గ లోకల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయాలని సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు గుర్తించిన ప్రధాన సమస్యలతో పాటు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నా అభివృద్ధి ఉద్యోగ, ఉపాధి, సామాన్య మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా లోకల్ ఎన్నికలు మేనిఫెస్టోను ప్రకటించి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అట్టి పనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇతరత్రా సమస్యల పరిష్కారాం కోసం కృషి చేయాలని అలాగే స్వయంగా వారే గుర్తించిన సమస్యలు కాబట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులను మంజూరు చేపించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ఎన్నికల ప్రచారం చేసుకోవాలని ఎక్కడ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పారదర్శకంగా ఎన్నికల నిబంధనలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థి ఇందుకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకునేందుకు ఆయా పార్టీలు అభ్యర్థులు అవగాహన కల్పించాలని అన్నారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రాదయాలు గొప్పవి

- తండ్రి దద్దత్రేయ వారసత్వాని కొనసాగిస్తున్న విజయలక్ష్మి
- అలాయ్ బాలయ్ కార్యక్రమంలో మంత్రి తలసాని



**నాంపల్లి,విశాలభారతి:** తెలంగాణ సంస్కృతి, ఆచారాలు ఎంతో గొప్పవని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2005 సంవత్సరంలో దత్తాత్రేయ గారు ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తుండటం అభినందనీయం అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే ఉద్దేశం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చెడు పై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా విజయ దశమి జరుపుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మన రాష్ట్రం కు చెందిన వారిని మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల కు చెందిన ప్రముఖులను కూడా ఆహ్వానించడం జరిగిందని, దీని వలన మన సంస్కృతి గురించి వారికి కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు, వివిధ రకాల వంటకాలను వడ్డించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు.



# శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యాలు

**మిగిసిన బతుకమ్మ ఉత్సవాలు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో అల్ ఇండియా శారీ మేళ,బతుకమ్మ ముగింపు ఉత్సవం సందర్భంగా నారాయణి నాట్యాలాయ గురువు సంతోష్ కుమార్ తమంగ్ శిష్య బృందంచే ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది.పుష్పాంజలి, అలరిపు,గణేశా కౌతం,జతిస్వరం, శబ్దం,దశావతారం, కీర్తనం,కృతి,తిల్లాన,మంగళం అంశాలను అంకిత,పద్మ, భవ్య,హర్షిత,పియుషి,శరణ్య, రుచిత,వృందా,ఐశ్వర్య, సహస్ర,సిరిచందన,మిశ్క, పార్వతి,జనని,సోమా మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సంజయ్ జోషి కథక్ నాట్య గురువులు రాజేంద్ర నియతి భరతనాట్యం గురువర్యులు, డాక్టర్ విజయపాల్ కూచిపూడి నాట్య గురువులు,డాక్టర్ ఆదిత్య కిరణ్ సంగీత గురువర్యులు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.








# ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు

- సర్వేనెంబర్ 63 లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత
- చర్యలు తప్పవంటూన్న తహసీల్దర్ హసీన

**మేడిపల్లి,విశాలభారతి:** ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని మేడిపల్లి తహసీల్దర్ హసీన అన్నారు. ఈ సందర్భంగా బుదవారం నాడు మేడిపల్లి మండలం బోడుప్పల్ లో సర్వె నంబర్ 63 లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ పక్కన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన రెండు బేసిమెంట్లు , మూడు గుడిసెలు తన సిబ్బందితో వేళ్ళి నేల మట్టం చెసారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనైన ఉపేక్షించెదిలేదని హెచ్చరించారు.






# మేరీ మిట్టి మేరీ దేశ్ కార్యక్రమం

**బాల్కొండ విశాలభారతి:** మేరీ మిట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించచామని ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని 27 గ్రామాల నుండి తెచ్చిన మట్టి,బియ్యంను రెండు కుండలలో పెట్టి దానిని దేశ రాజధాని ఢిల్లీకి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ రాజ్ శాఖ, ఐకేపీ,రెవెన్యూ,ఐసీడీఎస్,విద్య శాఖ, వెటర్నరీ,వ్యవసాయ,ఎన్ఆర్జీయస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు న్యాయం

- **సెంట్రింగ్ సంఘం మండల అధ్యక్షులు దోకిడి తిరుపతి**



**సైదాపూర్ విశారభారతి:** ఏ ప్రభుత్వం కూడ రైతును ఆదుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక రైతులకు న్యాయం జరిగిందని బీఆర్ఎస్ సెంట్రింగ్ సంఘం మండల అధ్యక్షులు దొకిడి తిరుపతి అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. మండలంలోని ఎక్లాస్‌పూర్ ,దుద్దనపల్లి పెర్కపల్లి ఘన్పూర్ రాయికల్ బొమ్మకల్ గ్రామాలలో తిరుగుతూ ఇంటింటికి, గడపగడపకు సతీష్ కుమార్ ప్రచారం చేపట్టారు. ఓటర్లను బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఏ గ్రామానికీ వెళ్లిన వాడకు వెళ్లిన మహిళలు, యువకులు నృత్యాలతో, కోలాటాలతో మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- **బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్రబాబు**

బాల్కొండ విశాలభారతి: బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి చెందిన మహమ్మద్ జిషాన్ ని మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్రబాబు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్రబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాక మహేష్, భీమ్‌గల్ మండల ప్రధాన కార్యదర్శి సుంకరి సురేష్,తోట సతీష్, పొల్సాని రంజిత్, గోపి, సురేష్ పాల్గొన్నారు



# శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ షెట్కార్

**నారాయణఖెడ్ విశాల భారతి:** కంగ్టి మండల్ తుర్కవాడగమ్మ గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ గారి ఆవిష్కరణ కార్యక్రమంలో పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానిచ్చారు. ఈ కార్యక్రమం గ్రామస్తులు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరకలు

**బాల్కొండ విశాలభారతి:** బాల్కొండ మండలం లోని వివిధ గ్రామాల నుండి దాదాపు 500 మంది యువకులు అన్వర్ బీఆర్ఎస్ మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ కాల మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డికి, బీఆర్ఎస్ పార్టీకి అంతం మొదలైందని,బాల్కొండ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటనని అన్నారు. కేసిఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ కొట్టారని వాళ్ల మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తెలిపారు.మంత్రి ప్రతీ పనిలో 30 శాతం కమిషన్లు తీసుకొని అక్రమ ధనం సంపాదించారని ఆరోపించారు. వీళ్ల అరాచకాలను అంతం చేసే బాధ్యత బాల్కొండ నియోజకవర్గ యువత తీసుకోవాలని సూచించారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని కార్యకర్తలు 30 రోజులు అవిశ్రాంతంగా కష్టపడాలని కోరారు. చేరిన వారిలో అన్సారీ, ఇమ్రాన్, ఆసిఫ్, అజ్జు, సుమిర్, శెఫి, ఉమర్, ఆరిఫ్, మున్నిర్, రిజ్వాన్, విక్రమ్, శేకర్, రాజ్ కుమార్,ఇలియాస్, రఘు,గ్గౌస్ అజీమ్ ఉన్నారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం

- **నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట, విశాల భారతి:** 'కేసీఆర్‌హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం' అని నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నకిరేకల్‌నియోజకవర్గంలోని రామన్నపేట మండలం నిధాన్ పల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై గల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని లింగయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిధాన్ పల్లి , ఇంద్రపాలనగరం గ్రామంలో యాదాద్రి భువనగిరి జడ్పీచైర్మన్‌ఎలిమినేటి సందీప్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిధాన్ పల్లి , ఇంద్రపాలనగరం బీఆర్ఎస్‌గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాస్ విక్రమ్ , వర్కాల మొగులయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి , బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ బీఆర్ఎస్‌మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, స్థానిక సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, కాటేపల్లి సిద్ధమ్మ, ఎడ్ల మహేందర్ రెడ్డి అప్పం లక్ష్మీనరసింహ, ఉప్పు ప్రకాశ్, కోళ్ల స్వామి, ఎంపీటీసీలు, రెండు గ్రామాల వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభాస్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

నారాయణఖేడ్ విశాల భారతి: నారాయణఖేడ్ లో ఈ నెల 30న జరగబోయే సీఎం ప్రజా ఆశీర్వాద సభ, హేలిపడ్ స్థలాన్ని డీఎస్పీ పరిశీలించారు. డీఎస్పీ వెంట సీఐ, ఎస్ఐ , మున్సిపల్ వైస్ చైర్మన్ ఉన్నారు.



# రాష్ట్రంలో యువత చూపు కాంగ్రెస్ వైపు

- **టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్ రెడ్డి**
- **అందుకే కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**సూర్యాపేట, విశాలభారతి:** బీఆర్ఎస్ నాయకుల నియంత పోకడలకు చరమగీతం పాడడానికి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరుగా సాగుతున్నాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు అవిరే వెంకన్న, యాసారపు రవి, మహేష్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం ఏపూర్ గ్రామం నుంచి 100మంది పటేల్ రమేశ్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రమేశ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు ఎస్‌మండలంలోని ఏపూర్‌అతిపెద్ద గ్రామంతో పాటు మంత్రి దత్తత గ్రామం కూడా.. అయితే గ్రామంలో చేసింది ఏమి లేకనే కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై యువకులు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పాలన, సమానత్వం సాగిస్తుందని నమ్మి, కాంగ్రెస్ పేదల కోసం చేపట్టనున్న ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట వరమని కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. మంత్రిగా ఉన్న సూర్యాపేట నియోజకవర్గంలో యువకులకు ఉద్యోగాలు ఇప్పించడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో యువత మొత్తం కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు కొండంత అండని వారిని అన్ని రకాలుగా ఆదుకొని సహాయం చేస్తామని ఎల్లవేళలా కార్యకర్తలకు స్థానికుడైన తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అధికార పార్టీ పట్ల రోజు రోజుకు వ్యతిరేకత బాగా పెరుగుతుందని ప్రతి నియోజకవర్గ ప్రజలు కూడా కాంగ్రెస్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్, స్వామి నాయుడు, అరవింద్ రెడ్డి, విజయ్, ధర్మ, కొమ్ము సైదులు, ఎరుకల మధుసూదన్, జి మహేష్, శ్రీకాంత్, రవి, నాగరాజు, నవీన్, ప్రసాద్, బాలు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- **చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు ఘన సన్మానం**

**సైదాపూర్ విశాల భారతి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008/09వ పదో తరగతికి చెందిన దాదాపు 80మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై బుధవారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతూ పాడుతూ గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటో లు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.కేక్ కట్ చేసిన అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురువులు తిరుపతి రెడ్డి,మాధవ్ రెడ్డి, శ్రీనివాస్,సంపత్ కుమార్, ప్రభాకర్,చంద్రమౌళి,పూర్వవిద్యార్థులు రాదారపు రమేష్,బదవత్ రాజేందర్,శ్రీనివాస్,శ్రీపాల్,నవీన్, వినోద్,బానోతు రమేష్,మురళి,రాజు, రాజేష్,గుగులోతు రాజేందర్, కుతాడి ఎల్లాస్వామి,దొంత వెంకటేష్,కీర్తన పుష్పలత,రోజా,మానస, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

- **గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసుతోపాటు బైండోవర్**
- **సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం**




సైదాపూర్ విశాల భారతి: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నందున సోషల్ మీడియాలో రెచ్చగొట్టె పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ తోపాటు పోస్టు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమం చేయాలన్నా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో మద్యం విక్రయిస్తు పట్టుబడిన పలువురిపై కేసు నమోదు చేసి, మరికొంతమందిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు చెప్పారు. పేకాట ఆడిన, గంజాయి విక్రయాలు జరిగినట్లయితే సమాచారం ఇవ్వాలని ఎస్సై ఆరోగ్యం కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కొమురయ్య రఫీ రాములు సురేష్ శారద తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో రావణాసుర దహనం

- **సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కొండ గణేష్**

**సైదాపూర్ విశాల భారతి:** సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి గ్రామంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు వేన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్ రావణాసుర దానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దసరా పండుగనాడు దేశమంతటా రావణ దహన వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఊరూరా రావణ దహన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. దసరా రోజున రావణాసురుని దిష్టి బొమ్మను తగులబెట్టడానికి కారణం ఏమిటంటే దాని వెనుకో కథ ఉంది. శ్రీరాముని కాలం నుంచే విజయదశమిని విజయ ప్రస్థానంగా పరిగణించారు. శ్రీరాముడు ఈ రోజే రావణుడిపై దండెత్తి వెళ్లాడట. అందుకే ఈ రోజున రావణాసురుని దిష్టి బొమ్మను తగులబెట్టే సంప్రదాయం ఏర్పడింది. మహార్నవమి నాడు శ్రీరామచంద్రుడు దుర్గాదేవిని ధ్యానించి రావణ సంహారం చేయగా దేవతలు పరమానందభరితులై దేవీ పూజ చేశారు. నాటి నుండి అశ్వీయుజ శుద్ధ పాద్యమి మొదలు నవమి వరకు దేవీ నవరాత్రులను పదవ రోజున విజయదశమిని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రాముడు రావణుని మీదకు దండు వెడలిన దినం విజయదశమి అని పండితులు చెబుతుంటారు. రావణ దహనం వెనుక మరో పరమార్థం ఏమిటంటే రోజు రోజుకీ స్త్రీలపై అత్యాచారాలు పెరగిపోతున్న ఈ రోజుల్లో పర స్త్రీని తల్లిలా పూజించాలని, లేనిచో రావణుడిలాగా ఏదో ఒక రోజు పాపం పండి దహించుకుపోతారని కావున మనిషిలోని కామ, క్రోధ, మద, మాత్సర్యాలను నశింప చేసుకోవాలని రావణ దహనం సందేశం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జన్ను ఆరోగ్యం పంచాయతీ కార్యదర్శి జక్కి తిరుమల ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి కారోబార్ గడ్డం రమేష్ వార్డు సభ్యులు గడ్డం శేఖర్ ఆంజనేయులు శ్రీనివాస్ రాజు రమ లక్ష్మి ఉమా సమత తదితరులు పాల్గొన్నారు.

# నింగికెగసిన అమరత్వం

- **నేల కూలిన నెత్తుటి ధారల సజీవసాక్ష్యం**
- **అతిపెద్దదైన అమరవీరుల - స్తూపం ఆవిష్కరణ జరిగి నేటికీ 33 ఏళ్లు**



**సైదాపూర్ విశాల భారతి:** బిడ్డలారా మీరొడ్డిన నెత్తుటిని ఇంకనివ్వం నేలలోనా పరిచినది పంచే కాదు. కడుపుకోత పేగులురా.. అంటూ హుస్నాబాద్‌లో నిర్మించిన ఆసియాలో అతిపెద్ద అమరవీరుల స్తూపానికి నేటికీ 33 ఏళ్లు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటే ఈ ప్రాంత ప్రజలు మరవలేని రోజు నాటి పీపుల్‌స్‌వార్. నేటి మావోయిస్టు పార్టీ ఉద్యమ చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు. వేలాది గొంతుకలు ఒక్కటై అమరులకు జోహార్లు, విప్లవ వీరులకు జోహార్లు అంటూ దిక్కులు పిక్కటిల్లెలా నినదించిన రోజు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా, పెత్తందారి, భూస్వామ్య వర్గాల కబంధ హస్తాల నుంచి పీడిత ప్రజల విముక్తి కోసం, నమ్ముకున్న విప్లవ బాటలో కడదాకా నడిచి అసువులు బాసిన అమరుల స్మారకార్థం నిర్మించిన నెత్తుటి ధారల సజీవ సాక్ష్యం ఆవిష్కరించబడిన రోజు. అదే 1990 అక్టోబరు 25న ఆవిష్కరించారు.



# సూర్యాపేటలో బీఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు

- **మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో కారెక్కిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు**

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేటలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ లోకి వలసలు హోరెత్తుతున్నాయి. బుధవారం రాత్రి సుమంగళి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమం లో మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బిజెపి కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తమ పార్టీలకు రాజీనామా చేసి కారెక్కారు.చేరిన వారికి గులాబీ కండువా కప్పి మంత్రి జగదీశ్ రెడ్డిస్వాగతం పలికారు. చేరిన వారిలో ఆత్మకూర్ మండలం రామన్నగూడెం కు చెందిన లింగయ్య సునీత, సైదులు రజనీకాంత్, పాల్వాయి వెంకన్న, గణేష్, మధు ,శ్రీను, తో పాటు 84 మంది , జిల్లా ఫ్రూట్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి గౌస్ ఆధ్వర్యంలో వివిధ వార్డ్ లకు చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

# బీఎస్పీ పార్టీని చూసి బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారు



**నారాయణఖేడ్ విశాల భారతి:** నారాయణఖేడ్ లో బీఎస్పీ పార్టీ ఆఫీస్ లో బహుజన ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ రాథోడ్, LHPS జిల్లా సురేష్ నాయక్, మాట్లాడతూ.. నిన్న నారాయణఖేడ్ కు వచ్చిన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఎవడో తండాలకు వచ్చి మన తండా ఓట్లు మనం వేసుకోవాలని అంటున్నాడు ఆయనా మాటలు నమ్మకండి అని మంత్రివర్యులు హరీష్ రావు అంటున్నాడు. మరి 2016 బై ఎలక్షన్ లో మాట్లాడి నాకు రెండు కళ్ళు ఉంటే అందులో సిద్దిపేట ఒక కన్ను అయితే నారాయణఖేడ్ ఒక కన్ను అంటున్నా హరీష్ రావు నారాయణఖేడ్ కన్ను కనిపిస్తలేదా హరీష్ అన్నా, తాండలకు ఏం చేశారని తండా ఓట్లు అడుగుతున్నారు మంత్రి హరీష్ రావని ప్రకాష్ రాథోడ్ అన్నారు . ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమాన్ని గ్రామస్థాయిలో తీసుకెళ్లాం టిఆర్ఎస్ పార్టీ జెండాలు మోసాం కానీ టిఆర్ఎస్ పార్టీ గిరిజన మోసం చేసింది. గిరిజన యొక్క ఆత్మ గౌరవాన్ని కించపరుస్తున్న మంత్రి హరీష్ రావు ఒక గిరిజనుడు ఎదిగితే ఓర్చుకోలేకపోతున్న మీరు మీ పార్టీలో మాకు స్థానం లేదు. బీఎస్పీ పార్టీ నుండి మేమే సొంతంగా ఎన్నికల ఊరిలో నిలుస్తున్నాం. కచ్చితంగా విజయాన్ని సాధిస్తాం. మంత్రి హరీష్ రావు గారు మీరు అంటున్నారు. నారాయణఖేడ్ నుండి ప్రతి మండలాలకు డబల్ రోడ్లు వేసామని,మరి ఎందుకు నారాయణఖేడ్ నుంచి సిర్గాపూర్ మండలానికి డబల్ రోడ్డు ఎందుకు వేయలేదు. మరి నారాయణఖేడ్ నుండి మనూరు మండలానికి డబల్ రోడ్డు వేయలేదు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలంకు ఎందుకు వెయ్యలేదు. నాగల్గిద్దా మండలానికి డబల్ రోడ్డు వేసినారు కానీ ఎన్ని గుంతలు ఉన్నాయి అ రోడ్లకు .మరి ఎందుకు కంగ్టి మండలం నుండి నుండి పిట్లం వెళ్లే రహదారి ఎందుకు వేయలేదు ఏడు సంవత్సరాలుగా రోడ్డును వేయాలని అనేకసార్లు ధర్నా చేసిన, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన, కనీసం పట్టించుకోలేనటువంటి ప్రభుత్వం మీది నగల్గిద్దాకు వెళ్లాలంటే ప్రజలందరూ నరకయాతన ఏ గ్రామానికన్నా వెళ్దాం ఒక్క గ్రామానికి అయినా రోడ్లు ఎందుకు సరిగా లేవు. కరస్ గుత్తి నుండి వాసర్ వెళ్లాలంటే నరకం ఎన్ని రోజులు మాయమాటలు చెప్పుతారు, అన్ని రకాల అభివృద్ధి చేస్తారని మరి ఎందుకు పరిశ్రమలు తీసుకురాలేదు. నారాయణఖేడ్ కు చేరుకు వలసలు నివారిస్తామన్నారు మరి ఎందుకు నివారించలేదు. నారాయణఖేడ్ లో 100 బెడ్ల ఆసుపత్రి తీసుకొస్తామని అన్నారు. మరి ఎందుకు అందులో సిబ్బంది గాని డాక్టర్ గాని అందుబాటులో లేరు అ హాస్పిటల్ లో 12 mbbs డాక్టర్ లు ఉండాలి కానీ 2 ఇద్దరితో హాస్పిటల్ నడుపుతున్నారు . నారాయణఖేడ్లో విద్యాపరంగా అన్ని రకాలుగా విద్యను అందిస్తామన్నారు మరి ఎందుకు గ్రామాల్లో, తండాలలో స్కూళ్లలో సరిగా ఉపాధ్యాయులు లేరు. ఎక్కడ మీ కేజీ టు పీజీ విద్య ఎక్కడ ప్రవేశపెట్టారు. నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు మరి నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదు. విద్యార్థులకు జీవితాలతో చెలగాటమాడుతున్నటు వంటి ప్రభుత్వం ఇప్పటికే టీఎస్పీఎస్, కానీ గ్రూప్స్, గాని అనేక పరీక్షల్లో మీ లీకేజీలు అలా చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు ఎందుకు ఉద్యోగ కలపించలేదు.ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు నారాయణఖేడ్లో హరీష్ రావు గారు మినీ ట్యాంక్ బండ్ కట్టిస్తాము అని మరి ఎందుకు మినీ ట్యాంక్ బండ్ సిద్దిపేటలో తీసుకెళ్లారు. మరి ఇక్కడ నారాయణఖేడ్ లో ఎందుకు మినీ ట్యాంక్ కూడా లేదు. నారాయణఖేడ్ కు నీళ్ళు తీసుకొస్తాం సాగునీరు అందిస్తామని మరి ఎందుకు సాగునీరుఅందించలేకపోయారు. నారాయణఖేడ్ లో పక్కనే కౌలాస్ ప్రాజెక్టు, పక్కనే మంజీరా నీరు, పక్కనే నల్లవాగు పక్కనే, నిజాంసాగర్ ,నారాయనఖేడ్ ప్రాజెక్టులు ఉన్న అవి ఇలాంటి ఉపయోగానికి లేవు. ఐదు పంప్ హౌస్ల ద్వారా నీళ్ల అందిస్తామన్నారు, మరి ఒక గ్రామానికి అయినా సాగునీరు అందించారా,డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క గ్రామానికి అయినా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారా, పేదోలు ఈరోజు 3 లక్షలు ఇస్తాన గృహలక్ష్మి గ్రామానికి ఇద్దరికీ ఇచ్చి అందరికి ఇస్తున్నామని గొప్పగా చెబుతున్నారు. ఇప్పటికీ పేదవాళ్లు చాలా పేదవాలుగా మిగిలిపోయి ఉన్నారు.వాళ్ళ జీవితం లక్ష్యం కలాగానే మిగిలిపోయిా ఉంది. మరి ఎందుకు తండాలో రోడ్డు వేయలేదు కనీసం 70 తండాలకు రోడ్డు లేనటువంటి పరిస్థితి ఉంది.ఎన్నికల ముందు చెప్పే జిమ్మిక్కులు హామీలను ప్రజలు నమ్మరు. గిరిజన ప్రజలు, Sc, St,Bc, మరియు మైనారిటీ అందరు కూడా డిసైడ్ అయిపోయారు. గిరిజన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ నాయక్, రవి, శివాజీ, పవన్, సుభాష్, రాజు, గోపాల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## పసుపు రైతులకు రానున్న రోజుల్లో బంగారు భవిష్యత్తు

■ ఎంపీ అరవింద్

**బాల్కొండ విశాలభారతి:** పసుపు రైతులకు రానున్న రోజుల్లో బంగారు భవిష్యత్తు ఉందని నిజామాబాద్ ఎంపీ అరవింద్ అన్నారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ బాల్కొండ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా నాయకులు,కార్యకర్తలు కార్లతో భారీ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ముందుగా చిలుకల చిన్నమ్మను ఆమె దర్శించుకున్నారు. ఈ ర్యాలీలో ఎంపీ అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ కాలువ గురించి రైతలు ధర్నా చేస్తే వాళ్ళ మీద అక్రమ కేసులు పెట్టించిన ఘనత మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిదే అని అన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి వారి బంధువులు బట్టాపూర్ అక్రమ క్వారీలో సుమారు 2500 కోట్లు మింగేసారని తెలిపారు. హాస కొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు బీజేపీ కార్యకర్త మాలవత్ సిద్దార్థ్ ని మాదకద్రావ్యల మత్తులో హత్య చేశారని అన్నారు. అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అలాంటి వారికి మంత్రి సహకరిస్తున్నారని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి తమ్ముడు గంజాయి ఏరులై పారిస్తు యువత జీవితాలను నాశనం చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ఏ పనిలో చూసిన కమిషన్లు,ఎక్కడ చుసిన నాశిరకమైన పనులే అని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్లే రైతుల వలసలు పెరిగాయని,ధరణితో ప్రజలు తిప్పలు పడుతున్నారని అన్నారు. అనంతరం ఏలేటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. బాల్కొండలో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మాల్కన్నగారి మోహన్,అన్ని మండలాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సరైన పేపర్లు కలిగి ఉన్నవారికి డబ్బులు అప్పగించాలి

■ రియల్టర్స్అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి :** ఎన్నికల కోడ్ నేపథ్యంలో భూముల క్రయవిక్రయాల ద్వారా వచ్చిన డబ్బులు పోలీసులు తనిఖీ సమయంలో పట్టుబడితే సరైన పత్రాలు చూపించిన వారి డబ్బులు సీజ్ చేయకుండా వదిలేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అవసరాల నిమిత్తం, వివాహాల కోసం, బంగారు నగల కొనుగోలు కోసం ప్రజలు చిన్నచిన్న ప్లాట్లను అమ్ముకుంటున్నారని తెలిపారు. సరైన పత్రాలు చూపించిన వారికి పోలీసులు డబ్బులు స్వాధీనపరచుకొని ఇబ్బందులకు గురి చేయకుండా మానవతా దృక్పథంతో ఆలోచించి వదిలేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపార రంగాన్ని జీవనభృతిగా ఎంచుకొని పనిచేస్తున్న వారు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని పోలీసులు గుర్తించి వదిలేయాలని కోరారు . ఆయన వెంట పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కోశాధికారి పాల సైదులు , నాయకులు బానోత్ జానీ నాయక్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, అయిత గాని మల్లయ్య గౌడ్, రేస్ నాగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

■ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి , విశాల భారతి:** పార్టీకి ప్రజలకు మధ్య వారధులు మీరు రేపటి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు రథ సారధులు కావాలి మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాపాడే బాధ్యత నాది. నా గెలుపు బాధ్యత మీది. అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా, వేర్వేరుగా సమావేశాలు పాలకుర్తి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బి అర్ ఎస్ లాగా కోటి మంది సభ్యులుగా గల పార్టీ దేశంలో లేదు. కార్యకర్తలకు బీమా చేసి, చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బి అర్ ఎస్. అనుభవజ్ఞుడైన సీఎం కెసిఆర్ అధ్యక్షుడు, కేటీఆర్ యువ నాయకత్వం పార్టీ సొంతం. ఈ పార్టీ సభ్యులమైనందుకు మనమంతా గర్వపడాలి అన్నారు. తెలంగాణను సాధించి, బంగారు తెలంగాణ చేసి, దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మన పార్టీ ది. సీఎం కెసిఆర్ ది. పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరింది. ఇప్పుడు అవే పథకాలు మన గెలుపు నకు దోహదం చేయాలి. వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని ఉద్బోధించారు. గ్రామానికి 50 మంది కార్యకర్తలను, వారి కుటుంబాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది. మీరు నన్ను విజయ తీరాలకు చేర్చే బాధ్యత తీసుకోవాలి అని మంత్రి చెప్పారు. గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని చర్చించారు. ఎన్నికల తర్వాత అవన్నీ చేస్తామని హామీ ఇచ్చారు.



## పోతన గ్రామ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవం

**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో బుధవారం రోజున బమ్మెర పోతన గ్రామ గ్రంథాలయం తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని పోతన గ్రంథాలయంలో పోతన చిత్రపటానికి పూల మాలలు వేసి పోతన నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి గ్రంథ పాలకుడు దేవసాని ఉపేందర్ పోతన సాహిత్య కళావేదికఅధ్యక్షులు మాన్యపు భుజేందర్ గ్రంథాలయాలు దేవాలయాల వంటివని విద్యార్థినీ విద్యార్థులు గ్రామ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని, సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదగాలని జ్ఞానం ఒక్కటే చిరకాల ఉంటుందని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలియజేశారు గ్రంథాలయ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కొంగ సురేష్ మిట్టపల్లి వీరభద్రయ్య మహంకాళి బిక్షపతి, పెంతల సురేష్ పెంతల సందీప్ జిట్టబోయిన బంటి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మాదిగల విశ్వరూప బహిరంగ సభను సక్సెస్ చేయండి

**కోదాడ, విశాల భారతి:** మహాజన నేత మందకృష్ణ మాది నాయకత్వంలో వచ్చే నెల 7న హైదరాబాదులో లక్షలాదిమంది మాదిగలతో ఎస్సీ వర్గీకరణ సాధనకై జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను అనంతగిరి మండల కేంద్రం మాదిగ వాడలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల 29 సం చిరకాల స్వప్నం అయిన ఎస్సీ వర్గీకరణను సాధించుకొనుటకు హైదరాబాదులో జరిగే విశ్వరూప బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొనేలా మాదిగ పల్లెలో ప్రచారం చేస్తూ యావత్ మాదిగ జాతిని సిద్ధం చేస్తున్నామన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు మిగిలిన పార్టీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో 10వ వార్డు పిల్లలమర్రిలో జరిగే ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి అనంతగిరి మండల అధ్యక్షులు బొడ్డు కుటుంబరావు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల, గ్రామ కొత్తపల్లి లక్ష్మయ్య, గుంజ మాధవ్, కొత్తపల్లి బిక్షం, బొడ్డు రణధీర్, బొడ్డు రాజశేఖర్, కొత్తపల్లి ఆదిత్య, మందుల కృష్ణ, వడ్లమూడి చింటూ, మారుతి పిచ్చయ్య, ఎంఎస్ఎఫ్ పట్టణ నాయకురాళ్లు బొడ్డు పూజ, బొడ్డు స్వాతి లు పాల్గొన్నారు.



## ఎలక్షన్ కోడ్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

■ రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి.

■ ఓటర్లను ప్రలోబాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

■ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి :** జిల్లాలో నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే గారు అన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి పి ఎస్ ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, గాంధీ చౌరస్తా మీదుగా నూతన బస్టాండ్ వరకు జిల్లా పోలీసు, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. కవాత్ ను ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రారంభించినారు. కవాతు అంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పట్ల, ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల ప్రజలకు, పౌరులకు అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసు ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు) ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళి లోబడి నడుచుకోవాలి, బాధ్యతగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి అన్నారు. ఓటర్లను ప్రలోభ పెడితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరినారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా ఎలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర బలగాలు జిల్లా అంతటా కవాతు నిర్వహిస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు ప్రభాకర్ సింగ్, గణేష్, జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎ స్పీ నాగభూషణం, డీసీ ఆర్బి డీఎస్పీ రవి, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాజేష్, మహేష్, సీఐ లు రాజశేఖర్, అశోక్ రెడ్డి, సర్కిల్ ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి' ని పాలకుర్తి ప్రజలు ఓడించాలి

■ స్థానికులకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలి

■ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాల భారతి:** ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్న ఎర్రబెల్లిని ఈ ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. తొర్రూరు మండలంలోని భోజ్యా తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన కార్యకర్తలకు ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని, 30 సంవత్సరాల క్రితం నుండి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని, దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడన్నారు. ఎన్నికల్లో స్థానికులకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళా నాయకురాలు మాలోతు సునీత, రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో భారీగా చేరికలు



**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట మండలం సోలిపేట గ్రామం నుండి ఉగ్గం రమేష్ వర్రే జానయ్య మర్యాద మల్లయ్య గ ఆధ్వర్యంలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీలో దాదాపు 200 మంది ప్రాథమిక సభ్యత్వాన్ని పొందారు. వారిని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో సూర్యాపేట గడ్డపై బహుజన జండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నా అన్ని కూడా బహుజన వాదానికే మద్దతిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిపేట గ్రామ ప్రజలు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily
6
ఆదివారం,
22.10.2023
హైదరాబాద్





# బిగ్ బి, సూపర్ స్టార్ కాంబో

ఒకరిని మించి ఒకరు. దేశస్థాయిలోనే కాదు ప్రపంచ స్థాయిలో ఫ్యాన్స్ ను సంపాధించుకున్న హీరోలు. అదే బాలీవుడ్ హీరో అమితాబ్ బచ్చన్ ఒకరైతే, మరొకరు కోలీవుడ్ నుంచి సూపర్ స్టార్ రజనీకాంత్. దశాబ్దాల కాలంగా వెండితెరను ఏలుతున్న హీరోలు. వయసు ఆరు పదుల వయసు దాటినా యంగ్ హీరోలకు పోటీ ఇస్తూ సినిమాలు తీస్తున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపించి ఫ్యాన్స్ ను ఖుషి చేయనున్నారు. జైలర్ సినిమాతో కంబ్యాక్ వచ్చిన రజనీకాంత్ ఇప్పుడు 170వ సినిమాకు రెడీ అయ్యాడు. జై భీమ్ డైరెక్టర్ టీ.జే. జ్ఞానవేల్ తో కలిసి సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా తమిళనాడులోని తిరునల్వేలిలో స్పెషల్ గా వేసిన ఓ సెట్ లో షూటింగ్ జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్ కూడా యాక్ట్ చేస్తున్నట్లు అఫీషియల్ గా ప్రకటించాడు రజనీకాంత్. " 33 సంవత్సరాల తర్వాత నా గురువు, రోల్ మోడల్, అమితాబ్ బచ్చన్ తో మళ్లీ కలిసి నటిస్తున్నా, నా గుండె ఆనందంతో కొట్టుకుంటుంది. " అంటూ ట్వీట్ చేశాడు. వీళ్లిద్దరు కలిసి 1991లో "హమ్" సినిమాలో కలిసి నటిం

## మెగా ఫ్యామిలీకి విలన్‌గా మారిన
# దగ్గుబాటి ఫ్యామిలీ

మెగా ఫ్యామిలీకి దగ్గుబాటి ఫ్యామిలీ విలన్ గా మారింది. అదేనండి సినిమాల్లో. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 156వ సినిమాలో దగ్గుబాటి రానా విలన్ క్యారెక్టర్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ సంస్థ భారీ బడ్జెట్ తో చిరంజీవితో ఓ సోషియో ఫాంటసీ మూవీ తెరకెక్కించనుంది. ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. నవంబర్ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. యువ డైరెక్టర్ విశిష్ట ఈ మూవీని డైరెక్ట్ చేయనున్నాడు. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో విలన్ గా రానా కనిపించనున్నారని టాక్. ఇటీవల విలన్ రోల్ లో మెప్పిస్తున్న రానాను ఈ సినిమాకు కూడా సెలెక్ట్ చేసుకున్నట్లు సమాచారం. ఈ మూవీలో హాలీవుడ్ మార్వెల్ కామిక్స్ క్యారెక్టర్ లాగా ఓ విలన్ పాత్రను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఈ మూవీతో బహుబలి సినిమాలోని భళ్లాలదేవుని పాత్ర మర్చిపోయి ఈ సినిమా క్యారెక్టర్ ను గుర్తు పెట్టుకుంటారా. అంతలా ఈ పాత్రను డిజైన్ చేశారట. మరీ చూడాలి. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఈ న్యూస్ ను ఇంకా అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. త్వరల్నే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రకటించనుంది.

# రూ.4 కోట్ల రేంజ్... సాహో బ్యూటీ




సాధారణంగా హీరోలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి లంబోర్ఘిని కారును కొనుగోలు చేశారు అంటూ వార్తలు వింటూ ఉంటాం. గతంలో సౌత్ హీరోలతో పాటు బాలీవుడ్ హీరోలు ఎంతో మంది లంబోర్ఘిని కారు ను కొనుగోలు చేసి వార్తల్లో నిలవడం జరిగింది. అతి కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఈ అతి ఖరీదైన లంబోర్ఘిని కారును కొనుగోలు చేయడం జరిగింది. లంబోర్ఘిని కారు కొనుగోలు చేసిన అతి కొద్ది మంది హీరోయిన్స్ లో బాలీవుడ్ హాట్ బ్యూటీ సాహో హీరోయిన్ శ్రద్దా కపూర్ నిలిచింది. ప్రభాస్ తో సాహో సినిమా చేయడం ద్వారా సౌత్ లో కూడా మంచి పాపులారిటీ ని సొంతం చేసుకుని పాన్ ఇండియా హీరోయిన్ గా నిలిచిన ముద్దుగుమ్మ శ్రద్దా కపూర్ తన కొత్త కారుతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది.





# ఆదికేశవ' నుంచి 'లీలమ్మో' మాస్ పాట విడుదల


మాస్ ప్రేక్షకులకు, అభిమానులకు సరికొత్త ట్రీట్ ని ఇవ్వడానికి ప్రముఖ నటీనటుల పేర్లను పాటల సాహిత్యంలో ఉపయోగించడం చూస్తుంటాం. ఇప్పుడు 'ఆదికేశవ' చిత్ర బృందం కూడా అదే ట్రెండ్ ని ఫాలో అవుతూ మాస్ మెచ్చే 'లీలమ్మో' అంటూ సాగే మూడో పాటను విడుదల చేసింది. 'లీలమ్మో' పాట విడుదల వేడుక హైదరాబాద్ లోని పార్క్ హయత్ లో బుధవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో చిత్ర బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కథానాయకుడు పంజా వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ.. "ప్రతిరోజూ సెట్ కళకళలాడుతూ ఉండేది. శ్రీలీల, సుదర్శన్ గారు సెట్ కి వస్తే ఇంకా ఎక్కువ కళకళలాడేది. షూటింగ్ అంతా ఎంతో సరదాగా జరిగింది." అన్నారు. కథానాయిక శ్రీలీల మాట్లాడుతూ.. "ఇప్పుడే అమ్మవారి దసరా అయింది. నవంబర్ 10న శివుడి పేరుతో మా 'ఆదికేశవ' వస్తుంది. 'లీలమ్మో' నాకు ఎంతో ఇష్టమైన పాట. పైగా నా పేరుతో ఉన్న మొదటి పాట. అందుకే ఇది నాకు మరింత ప్రత్యేకమైన పాట. ఈ సాంగ్ మీ అందరూ ఎంజాయ్ చేస్తారు. వైష్ణవ్ గారు అద్భుతంగా డ్యాన్స్ చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చాలా బాగుంది. ఇది పర్ఫెక్ట్ మాస్ సాంగ్. పాట వినగానే నాకు స్నేక్ డ్యాన్స్ చేయాలి అనిపించింది. అంతా బాగుంటుంది ఈ పాట" అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రథమార్థం అంతా వైష్ణవ్ గారు, శ్రీలీల గారు, సుదర్శన్ గారితో ఎంతో సరదాగా సాగిపోతుంది. ఫస్టాఫ్ మొత్తం ఎంటర్టైన్మెంట్, సెకండాఫ్ లో యాక్షన్ ఉంటుంది. ప్రేక్షకులను ఈ సినిమాఖచ్చితంగా అలరిస్తుంది" అన్నారు.



# 'కృష్ణ' కాంబో రిపీట్..

కొన్ని సినిమాలను ప్రేక్షకులు అంత ఈజీగా మర్చిపోరు. అలా మర్చిపోలేని రవితేజ సినిమాల్లో 'కృష్ణ' ఒకటి అనడంలో సందేహం లేదు. రవితేజ లోని మాస్ యాంగిల్ ను ఎంత వరకు చూపించవచ్చో అంత వరకు చూపించిన దర్శకుడు వివి వినాయక్ ఆ సినిమా తో సూపర్ హిట్ ని అందుకున్నాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన కృష్ణ మూవీ ఓ మాస్ బ్లాక్ బస్టర్ గా అప్పట్లో నిలిచింది. రవితేజ, వినాయక్ కాంబోలో గతంలో మళ్లీ సినిమా రావాల్సి ఉన్నా కూడా ఇద్దరూ కూడా కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఉండటంతో కొత్త సినిమా కు ఛాన్స్ రాలేదు. వినాయక్ ఈ మధ్య కాలంలో దర్శకుడిగా పూర్తిగా విఫలం అయ్యాడు అంటూ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఖైదీ నెం.150 సినిమా తర్వాత ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ విజయాన్ని అందుకోలేదు. వినాయక్ తాజా చిత్రం హిందీ 'చత్రపతి' మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా నమ్మకం వ్యక్తం చేశారు. కానీ ఆ సినిమా గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అన్నట్టు కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. ఆ సినిమా ఫలితం ఏంటో ఇప్పటికే తేలిపోయింది. ఇక వినాయక్ సినిమాలను వదిలేస్తాడేమో అని అంతా అనుకుంటున్నారు. బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడ్డా కూడా వినాయక్ కి ఇండస్ట్రీ లో మంచి పేరు ఉంది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు హీరో లు సిద్ధంగానే ఉంటారు. అయితే మంచి కథ ను పట్టడంలో వినాయక్ విఫలం అవుతున్నాడు. ఎట్టకేలకు ఓ మంచి కథ తో రవితేజ ను సంప్రదించడం.. ఆయన ఓకే చెప్పడం జరిగిపోయిందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రవితేజ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమా లు చేస్తున్నాడు. సినిమా ఫలితం తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తున్న రవితేజ తన ప్రస్తుత సినిమా లు ఒక కొలిక్కి వచ్చిన తర్వాత అంటే వచ్చే ఏడాది లో వినాయక్ తో సినిమా ను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. రవితేజ వంటి మాస్ హీరో తో యాక్షన్ సినిమాల దర్శకుడు వినాయక్ కి మంచి ఛాన్స్ దక్కింది. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

## సుడిగాలి సుధీర్ లేటెస్ట్ మూవీ
# 'కాలింగ్ సహస్త్ర' పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి



బుల్లి తెర ప్రేక్షకులను అలరించి తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కూడా ఆడియెన్స్‌ని మెప్పిస్తున్నారు. 'గాలోడు' చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించిన సుధీర్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'కాలింగ్ సహస్త్ర'. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది. టీవీ షోస్‌లో నవ్వించిన సుధీర్ , గాలోడు చిత్రంలో మాస్ హీరోగా ఆకట్టుకున్నారు. అయితే ఈసారి మరో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా... చిత్ర నిర్మాత వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడుతూ "నిర్మాతలుగా 'కాలింగ్ సహస్త్ర' మా తొలి అడుగు. మాకు ఇదొక స్వీట్ మెమొరీ. డైరెక్టర్ అరుణ్‌గారు, హీరో సుధీర్‌గారు, హీరోయిణ్ డాలీషా గారి సపోర్ట్‌తో సినిమాను పూర్తి చేశాం. ఔట్ పుట్ సూపర్‌గా వచ్చింది. సరికొత్త సుధీర్‌ను చూస్తారని నమ్మకంగా చెబుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. నవంబర్‌లో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం " అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.